

మల్కాపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న తూప్రాన్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ విద్యాసాగర్

## సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

**తూప్రాన్ మండల ఎన్నికల ఇన్‌చార్జి విద్యాసాగర్**

తూప్రాన్, నవంబర్ 8 : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ కు శ్రీరామ రక్ష అని, గజ్వేల్‌లో భారీ మెజార్టీతో సీఎం కేసీఆర్ ఘన విజయం సాధించడం తథ్యమని తూప్రాన్ మండల ఎన్నికల ఇన్‌చార్జి విద్యాసాగర్ అన్నారు. బుధవారం తూప్రాన్ మండలంలోని ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో తెలంగాణ ఫుడ్స్ మాజీచైర్మన్ ఎలక్షన్ రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. గ్రామస్తులమంతా సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉన్నామని, ఓటు రూపంలో తీర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, ఎంపీపీ స్వప్న వెంకటేశ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ మహాదేవి నవీన్, ఎంపీటీసీ వెంకటమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిళ్ల స్వామి, నాయకులు కృష్ణారెడ్డి, సంతోశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించిన కేసీఆర్‌కే మా మద్దతు

- గజ్వేల్‌లో నియోజకవర్గ రజక సంఘం ముఖ్య నాయకుల సమావేశం
- కేసీఆర్ మద్దతు తెలుపుతూ తీర్మాన పత్రాలను ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి అందజేత
- అన్ని విధాల అండగా నిలుస్తాం - ఎఫ్‌డీసీ చైర్మన్



గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌కు మద్దతు పలుకుతూ తీర్మాన పత్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, భూంరెడ్డిలకు అందజేస్తున్న రజక సంఘం నాయకులు

గజ్వేల్‌అర్బన్, నవంబర్ 8: రజకులను అన్నివిధాలుగా ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌నే భారీ మెజార్టీతో మళ్లీ గెలిపిస్తామని గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం ముఖ్యనాయకులు వెల్లడించారు. బుధవారం గజ్వేల్‌లోని ప్రజ్ఞాగార్డెన్స్‌లో రజకసంఘం నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు ర్యాగల దుర్గయ్య, రాంగారి శ్రీధర్, ఎల్లేశ్, టెంట్‌హౌజ్ నర్సింహులు, రాంగారి శివరాజయ్య మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో చాకలి ఐలమ్మ భవన్ నిర్మించి రజకుల ఆత్మగౌరవాన్ని సీఎం కేసీఆర్ పెంపొందించారన్నారు. అన్ని మండలాల్లో భవనాలను నిర్మిస్తామని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. రజకులకు వృత్తి పనికి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం గొప్ప విషయమని, గత ప్రభుత్వాలేవీ ఇలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. సీఎం కేసీఆర్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తీర్మాన పత్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి, ఆయా మండలాల రజక సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఎగిరేది గులాబీ జెండానే..

- డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్



కొండపాకలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి) నవంబర్ 8 : గజ్వేల్‌లో ఎగిరేది గులాబీ జెండానే అని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ అన్నారు. బుధవారం కొండపాక మండల కేంద్రంలో సర్పంచ్ చిట్టి మాధురి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ ర్యాగల దుర్యయ్యతో కలిసి సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, తెలంగాణలో బీఆర్ఎస్‌కు తప్ప మరొక పార్టీకి చోటు లేదన్నారు. ఒక నాడు బువ్వకు దొరకని తెలంగాణ నేడు దేశానికి అన్నం పెట్టేస్థాయికి చేర్చిన సీఎం కేసీఆర్‌ను గజ్వేల్ నుంచి భారీ మెజార్టీతో గెలిపించి మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి మహాదేవ్‌గౌడ్, ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షుడు చింతల సాయిబాబాగౌడ్, మాజీ ఎంపీపీ అనంతుల పద్మానరేందర్, నాయకులు అంబటి బాలచందర్‌గౌడ్, బొద్దుల కనకయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు బూర్గుల సురేందర్, మిద్దె శంబయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సున్నం భాస్కర్, చిరంజీవి, ఎంపీటీసీలు మంచాల అనసూయ కనకరాములు, ఆరుట్ల లక్ష్మీకనకయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సింగాటం రాములు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నాల్‌పల్లిలో ఇంటింటి ప్రచారం..

చేగుంట, నవంబర్ 8: దుబ్బాక బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, స్థానికులు మండల ప్రజాప్రతినిధులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. చేగుంట మండల పరిధిలోని కర్నాల్‌పల్లిలో బుధవారం గ్రామ కమిటీ అధ్యక్షుడు వంటరి అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట నర్సింహారెడ్డి, యెర్వబాల్‌రెడ్డి, జనగామ రాములగౌడ్, కానుగంటి లచ్చయ్య,శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి, మాజీ చైర్మన్ కొమండ్ల నారాయణరెడ్డి, నాయిని రాజ్‌గోపాల్, బీఆర్ఎస్ జిల్లా నేత రంగయ్యాగారి రాజిరెడ్డి, స్థానిక నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులకు వృద్ధులు, స్థానిక ప్రజలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



కర్నాల్‌పల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు యెర్వబాల్‌రెడ్డి,జనగామ రాములుగౌడ్

## ఇంటింటికీ కేసీఆర్ పథకాలు



నార్సింగి మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ బాణపురం క్రిష్ణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సత్యనారాయణ,పట్టణశాఖా అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు

చేగుంట,నవంబర్ 8: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని నార్సింగి ఎంపీపీ చిందం సబిత,జడ్పీటీసీ బాణపురం కృష్ణా రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన నార్సింగితో పాటు పెద్దతాండలో బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బుధవారం ముమ్మర ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ,విష్ణువర్ధన్‌రెడ్డి,ఆకుల మల్లేశం,చత్రీయనాయక్,భాషనాయక్‌తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు పటిష్టంగా నిర్వర్తించాలి

- మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

మెదక్ అర్బన్, నవంబర్8: ఫ్రీ అండ్ ఫెయిర్‌గా ఎన్నికలు జరిగేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతతో పని చేయాలని, ప్రజల్లో నమ్మకాన్ని, ధైర్యాన్ని కలిగించడంలో ముఖ్య పాత్ర వహించాలని మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. బుధవారం జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి ఎన్నికల విధుల్లో నిర్వహించాల్సిన అంశాలపై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సరిహద్దు జిల్లాల పోలీసులతో సమన్వయంతో పని చేయాలని, ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగదు, మద్యం ఉచిత పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీసీఆర్‌బీ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దుబ్బాకలో మరో ఐదు నామినేషన్లు

దుబ్బాక, నవంబర్ 7 : దుబ్బాక శాసనసభ తరుపున పోటి చేసేందుకు బుధవారం మరో 5 నామినేషన్లు దాఖలయ్యాయని దుబ్బాక రిటర్నింగ్ అధికారి గరీమా అగర్వాల్ తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 11 మంది అభ్యర్థులకు గానూ 15 నామినేషన్ సెట్లు దాఖలు చేశారు. బుధవారం ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు జక్కుల నర్సింహులు (ముబారస్‌పూర్), దండ్ల నరేశ్ (సిద్దిపేట), పెద్ద లింగన్నగారి ప్రసాద్ (లింగుపల్లి), ధర్మ సమాజ్ పార్టీ తరుపున వేముల వెంకట ప్రసన్న (అప్పనపల్లి), రాష్ట్ర సామాన్య ప్రజాపార్టీ తురపునా గౌటి మల్లేశ్ తమ నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థులపై కేసు నమోదు

నర్సాపూర్, నవంబర్ 8: ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు కాంగ్రెస్ అభ్యర్థులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ అభ్యర్థులు గాలి అనిల్‌కుమార్, ఆవుల రాజిరెడ్డి నామినేషన్ వేశారు. గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా అనుమతి లేకుండా డీజే సౌండ్, అదనపు వాహనాలు, అభ్యర్థి ఫొటోలు కలిగిన టీ షర్టులను కార్యకర్తలు ధరించారు. బాణాసంచా పేల్చారు. కాంగ్రెస్ తరపున నామినేషన్ వేసిన ఆవుల రాజిరెడ్డి పైనా బాణాసంచా పేల్చడం, అభ్యర్థి బొమ్మలున్న టీషర్ట్స్ ధరించడం లాంటి ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసు నమోదైంది. దీంతో ఎలక్షన్ ఫ్లైయింగ్ స్క్వాడ్స్ టీమ్ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.